**పత్రికా ప్రకటన** **తేది.11.01.2018.**

**ఒక మహిళ తన తమ్ముడు దౌర్జన్య చేసి కొట్టి నట్లు ఇచ్చిన ఫిర్యాదుపై పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు**

ది.11.01.2018వ తేది పటమట పోలీస్‌స్టేషన్‌లో విజయవాడ మొగల్రాజపురం, బోయపాటి పారి వీధికి చెందిన గొట్టాపు శ్యామల (58) అను ఆమె తన తమ్ముడు అయిన గుల్లి పల్లి పాండు రంగారావు (57) తనకు ఇవ్వవలసిన డబ్బుల విషయం షాపు వద్దకు రమ్మని పిలవగా ఆమె తన తమ్ముడు నడుపుతున్న విజయవాడ ఆటోనగర్ గేటుదగ్గర రుద్రాక్ష షాపు వద్దకు వెళ్ళగా తనను దౌర్జన్యం చేసి, చేతులతోకొట్టి, చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదు.

విచారణలో…విజయవాడ మొగల్రాజపురం, బోయపాటి పారి వీధికి చెందిన గొట్టాపు శ్యామల (58) అను మహిళ తన భర్త సిద్ధార్ధా కళాశాల నందు లెక్చరర్‌గా పని చేసి రిటైర్ అయినట్లు, తాను గృహిణిగా వున్నట్లు, తన తమ్ముడు గుల్లి పల్లి పాండు రంగారావు (57) హైద్రాబాద్‌లో వుంటూ విజయవాడ ఆటోనగర్ గేటుదగ్గర రుద్రాక్ష షాపు నడుపుచున్నట్లు, ఫిర్యాది తమ్ముడు గతంలో తన వద్ద తీసుకొన్న డబ్బులకు సంబందించి మాట్లాడాలని ది.7.12.2017వ తేది గురువారం మధ్యాహ్నం 3-4 గంటల సమయంలో ఆటోనగర్ గేటు దగ్గర తాను నడుపు చున్న షాపులోకి ఆమెను పిలిపించి ఆమెమీద దౌర్జన్యం చేసి, చేతులతోకొట్టి, చంపుతానని బెదిరించడమైని.

పై జరిగినదాని గురించి పెద్దలలో పెట్టి పరిష్కరించుకునే ఆలోచనలో ఫిర్యాది ఉండగా అతను ఫోన్‌లో ఆమె పిల్లలను కూడా బెదిరించుచున్నట్లు అంతట ఫిర్యాది, ఈ రోజు అనగా ది.11.01.2018వ తేది ఉదయం 9 గంటలకు తన తమ్ముడు గుల్లిపల్లి పాండు రంగారావు దౌర్జన్యం చేసి, చేతులతోకొట్టి, చంపుతానని బెదిరించినట్లు కావున తన తమ్ముడు పైన తగు చర్య తీసుకోవలసినదిగా ఫిర్యదు ఇవ్వడం జరిగింది.

మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ నందు క్రైమ్ నెం.29**/2018 సెక్షన్ 341, 342, 323, 506, 509 ఐ.పి.సి క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.**

-- xx --